# హుకుంపేటలో 'స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ గ్రామ పంచాయతీ' ప్రత్యేక గ్రామసభ

**చెత్తరహిత పంచాయతీ లక్ష్యంగా తీర్మానాలు 125 రోజులు ఉపాధి పనులపై అవగాహన**

**సామాన్యుడి అస్త్రం న్యూస్ అల్లూరి :** హుకుంపేట సచివాలయంలో సర్పంచ్ సమిడ వెంకట పూర్ణిమ అధ్యక్షతన 'స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ గ్రామ పంచాయతీ' ప్రత్యేక గ్రామసభను నిర్వహించారు. ఈ గ్రామసభకు ముఖ్య అతిథిగా హుకుంపేట ఎంపీడీవో టి. రమాదేవి హాజరై, పంచాయతీలను చెత్తరహితంగా తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. స్వచ్ఛత బాధ్యత ప్రతి ఒక్కరిదని, గ్రామాభివృద్ధికి అందరూ సమిష్టిగా సహకరించాలని ఆమె కోరారు. సర్పంచ్ పూర్ణిమ మాట్లాడుతూ వికసిత్ భారత్ గ్రామీణ ఉపాధి జీవనోపాధి హామీ మిషన్ ద్వారా గతంలో 100 రోజులు ఉన్న ఉపాధి పనిదినాలను ఇప్పుడు 125 రోజులకు పెంచినట్లు తెలిపారు. ఉపాధి కూలీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జాబ్ కార్డులు పొందాలని సూచించారు. ఈ పథకం ద్వారా ల్యాండ్ లెవెలింగ్, టెర్రస్ పనులు, కాలువల పూడిక తీయడం వంటి అభివృద్ధి పనులను చేయించుకోవచ్చని వివరించారు. గ్రామసభలో హుకుంపేట గ్రామ పంచాయతీని స్వచ్ఛ గ్రామ పంచాయతీగా ప్రకటించేందుకు చర్యలు చేపట్టాలని, గ్రామంలో చెత్త కుప్పలు లేకుండా విస్తృతంగా క్లీనింగ్ నిర్వహించాలని, ప్రధాన కూడళ్ల వద్ద డస్ట్‌బిన్లు ఏర్పాటు చేయాలని పలు అంశాలపై తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో టి. రమాదేవి, సర్పంచ్ పూర్ణిమ, ఎంపీటీసీ కొమ్మ రమ, సెక్రటరీ సత్యనారాయణ, ఏపీఓ మూర్తి, వైస్ సర్పంచ్ గోవింద్, వార్డ్ మెంబర్లు నూకరాజు, నాగబాబు, లక్ష్మణ్, అన్నపూర్ణ,



టెక్నికల్ అసిస్టెంట్ సుదీర్, హుకుంపేట వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అనిల్, విఆర్‌ఓ రామయ్య, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. స్వచ్ఛతఉపాధిఅభివృద్ధి లక్ష్యాలతో హుకుంపేట గ్రామం చెత్తరహిత పంచాయతీగా మారేందుకు గ్రామసభ కీలక నిర్ణయాలు తీసుకుంది.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**సామాన్యుడి అస్త్రం తలకొండపల్లి :** తలకొండపల్లి మండల కేంద్రంలో గత మూడు రోజుల క్రితం వంకరముని కృష్ణయ్య ఆక్సిడెంట్ లో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న ఏఎంసి డైరెక్టర్ మిట్టపల్లి అంజయ్య గుప్తా-సునంద గారి సహకారంతో 3000 రూపాయలు మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్, డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డిగ్రీ కృష్ణ, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్, జూలపల్లి శీనివాస్, సురేష్, కుమార్, శేఖర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మారుమూల గిరిజన గ్రామ పాఠశాలలో విద్యాధికారుల ఆకస్మిక తనిఖీ

**పిల్లలతో కలిసి చదివి, వారి చురుకుతనాన్ని పరీక్షించిన అధికారి ఎస్. చెల్లయ్య**



**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం ఓల్డా పంచాయతీ పరిధిలోని మారుమూల గిరిజన గ్రామం పిడిరాయి, గ్రామం లో ఉన్న ఎంపీపీ పాఠశాలను జిల్లా విద్యాధికారులు ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యా ప్రమాణాలు, బోధన విధానాలు, విద్యార్థుల సామర్థ్యాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ తనిఖీలో అల్లూరి జిల్లా డిప్యూటీ డీఈవో తో పాటు హుకుంపేట మండల విద్యాశాఖ అధికారి శ్రీ ఎస్. చెల్లయ్య, మండల ఎంఈఓ2 శ్రీ కోడా ఈశ్వరరావు పాల్గొన్నారు. పాఠశాల పరిసరాలు, తరగతి గదుల స్థితిగతులను పరిశీలించిన అధికారులు, అనంతరం విద్యార్థులతో నేరుగా మమేకమయ్యారు. తరగతి గదుల్లోకి వెళ్లిన అధికారులు పిల్లలకు పాఠాలు చదివిస్తూ ప్రశ్నలు అడిగి వారి అవగాహన, జ్ఞాపకశక్తి, చురుకుతనాన్ని పరీక్షించారు. గిరిజన ప్రాంత విద్యార్థులు చూపిన ఉత్సాహం, సమాధానాల పట్ల అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా చిన్నారులు ధైర్యంగా సమాధానాలు చెప్పడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, మారుమూల ప్రాంతాల్లో కూడా విద్యా ప్రమాణాలు మెరుగ్గా ఉండేలా నిరంతర పర్యవేక్షణ అవసరం అని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, బోధనలో నాణ్యత పెంచాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా కార్యక్రమాలను పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ తనిఖీతో పిడి రాయి గ్రామ ఎంపీపీ పాఠశాలపై ప్రత్యేక దృష్టి నెలకొనగా, గిరిజన విద్యార్థుల భవిష్యత్తుపై ఆశలు పెరిగాయని స్థానికులు అభిప్రాయపడ్డారు.


## ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న సర్పంచ్ నాకిర్త రాజు

**చనిపోయిన కుటుంబాలకు చేయూత**

**ఆడపిల్ల వివాహ భరోసా**

**నగదు అందజేసిన హుజురాబాద్**

**ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



**సామాన్యుడి అస్త్రం కమలాపూర్ :** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం వంగపల్లి గ్రామ నూతన సర్పంచ్ నాకిర్త రాజు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ మాట నిలబెట్టుకుంటున్నారు. ఈ క్రమంలో ఆడపిల్లల వివాహ భరోసా కార్యక్రమంతో పాటు ఇటీవల చనిపోయిన కుటుంబాలకు చేయూతగా వంగపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో ఒక్కో కుటుంబానికి రూ.5,000 నగదు సహాయాన్ని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ నాకిర్త రాజు మాట్లాడుతూ, రానున్న రోజుల్లో ప్రజలకు మరింత ఉపయోగపడే కార్యక్రమాలు చేపడతానని, పార్టీలకు అతీతంగా గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. ప్రతి ఒక్కరికి ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ వంగపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

## గ్రామీణ ఉపాధికి మెరుగైన హామీనే బి.వి.జి రామ్‌జీ లక్ష్యం

**: దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి**

**దారెలాలో పట్టా పాస్ పుస్తకాల పంపిణీ స్వచ్ఛ సంక్రాంతి గ్రామసభలో గ్రామాభివృద్ధిపై స్పష్టమైన దిశానిర్దేశం**



**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం దారెలా గ్రామ పంచాయతీ కేంద్రంలో బి.వి.జి రామ్‌జీ, పట్టా పాస్ పుస్తకాల పంపిణీ, స్వచ్ఛ సంక్రాంతి ప్రత్యేక గ్రామసభ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి పాల్గొని గ్రామ ప్రజలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మొత్తం 67 ఆర్‌ఓఎఫ్ పట్టాలకు గాను 37 మంది పట్టాదారులకు పట్టా పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం గ్రామసభలో మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో జగన్ బొమ్మతో ముద్రించిన పట్టాలను పంపిణీ చేశారని, అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాజముద్రతో ప్రజలకు పట్టాలు అందించడం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ ప్రత్యేకతగా పేర్కొన్నారు. అలాగే జై రామ్‌జీ యోజన, అనేది ప్రస్తుత మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే కొత్త గ్రామీణ ఉపాధి పథకమని వివరించారు. వికసిత్ భారత్ లక్ష్య సాధనలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో మరింత మెరుగైన, సుస్థిరమైన ఉపాధి అవకాశాలను కల్పించడమే ఈ పథక ప్రధాన ఉద్దేశమన్నారు. ఈ పథకం ద్వారా ఉపాధి హామీ చట్టాన్ని ఆధునీకరించడం, స్థిరమైన పనులపై దృష్టి పెట్టడం, ఆధునిక సాంకేతికతల వినియోగంతో పారదర్శకతను పెంచడం జరుగుతుందని తెలిపారు. కేవలం పనిదినాలు కల్పించడమే కాకుండా, గ్రామీణ ప్రాంతాల్లో సుస్థిరమైన ఆస్తుల సృష్టి, వ్యవసాయం, నీటి సంరక్షణ వంటి కీలక రంగాలపై ప్రత్యేక దృష్టి సారిస్తుందని చెప్పారు. కేంద్రరాష్ట్ర కూటమి ప్రభుత్వం ప్రజలకు 125 రోజులు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తోందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మధు, పీసా కార్యదర్శి సాధురం, వార్డు మెంబర్ గణపతి, సెక్రటరీ భాస్కర్, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది, జి రామ్‌జి సిబ్బంది, పంచాయతీ టీడీపీ అధ్యక్షుడు చవితియా గోపాలం, గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సారాంశం: బి.వి.జి రామ్‌జీ పథకం ద్వారా గ్రామీణ ఉపాధికి బలమైన భరోసా, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలతో దారెలా గ్రామం అభివృద్ధి దిశగా ముందడుగు వేసింది.


## శ్రీ వేదాద్రి లక్ష్మీ నృసింహ స్వామి ఆలయ అభివృద్ధికి

**సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి- రూ.10 లక్షల విరాళం**

**ఆలయ కమిటీ సభ్యులకు మొదటగా రూ.5 లక్షల చెక్ అందజేత..**

**(ఆదివారం) తలకొండపల్లి పర్యటనలో బాగంగా వెల్జాల్ శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి వారి దేవాలయాన్ని సందర్శించిన..**

**ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సీ. ఓ, సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**



**-సామాన్యుడి అస్త్రం తలకొండపల్లి :** ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన పూజ కార్యక్రమంలో పాల్గొని,స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది, తదనంతరం స్వామి వారి ఆలయ అభివృద్ధికి ప్రకటించిన రూ.10 లక్షలలో భాగంగా,మొదటి విడతగా రూ.5 లక్షల చెక్కును ఆలయ కమిటీ సభ్యులకు అధికారికంగా అందజేయడం జరిగింది,మిగతా 5 లక్షల రూపాయలను బ్రహ్మోత్సవాల సందర్భంగా అందిస్తామని తెలిపారు,ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ.. ఆలయాల అభివృద్ధికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని,ఆలయాల అభివృద్ధి చేయడంమన అందరి బాధ్యత అని అన్నారు,ఆలయాల అభివృద్ధి ద్వారా ఆధ్యాత్మిక పెరిగి ప్రజల్లో భక్తి భావం పెరిగి,శాంతి సమతుల్యత వెల్లువిరుస్తాయని పేర్కొన్నారు,ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. ఇంత పెద్ద మొత్తంలో ఆలయ అభివృద్ధికి సహకారం అందిస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారికి శ్రీ నృసింహ స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని,భవిష్యత్ లో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని కోరుకుంటున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో... అయ్యగారు శ్రీనివాస మూర్తి, మాజీ ఉప సర్పంచ్ అజీజ్,స్థానిక నాయకులు వెంకట్ రెడ్డి, అంబాజీ, నరసింహ, అంజయ్య గౌడ్, మల్లేష్, రాజు, రవి లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి దర్శనమే వేదికగా మారిన ప్రజల ఆర్తనాదం

**'రోడ్డు లేక నరకయాతన పడుతున్నాం' ఏపీ టూరిజం డైరెక్టర్‌కు సరసపాడు ప్రజల విన్నపం**



**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం సరసపాడు పంచాయతీ పరిధిలోని తొంకోట గ్రామంలో వెలసిన అమ్మవారి దర్శనానికి వెళ్లి తిరిగి వస్తున్న సందర్భంగా, సరసపాడు పంచాయతీ ప్రజల ఆవేదన బహిరంగంగా బయటపడింది. అమ్మవారి దర్శనం అనంతరం ఏపీ టూరిజం డైరెక్టర్ మరియు రాష్ట్ర కార్యదర్శి కిల్లు వెంకట రమేష్ నాయుడును కలిసి గ్రామస్తులు తమ జీవన సమస్యలను కన్నీటి మాటలతో విన్నవించారు. తమ పంచాయతీకి కనీస రోడ్డు సౌకర్యం కూడా లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, హుకుంపేట నుంచి తమ గ్రామానికి చేరుకోవాలంటే కేవలం 20 కిలోమీటర్ల దూరానికే ఆటోలో మూడు గంటలకు పైగా సమయం పడుతోందని ప్రజలు వాపోయారు. గుంతలు, రాళ్లు, మట్టి దారులతో ప్రయాణం నిత్య నరకయాతనగా మారిందని తెలిపారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతోందని, అత్యవసర పరిస్థితుల్లో రోగులు, గర్భిణీలు, వృద్ధులను తరలించాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణం చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు పాఠశాలలకు వెళ్లేందుకు, రైతులు తమ పంటలను మార్కెట్‌కు తరలించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు."దయచేసి మా గ్రామానికి రోడ్డు వేయించండిడ ఇదే మా జీవిత సమస్య" అంటూ గ్రామస్తులు ఏపీ టూరిజం డైరెక్టర్‌ను వేడుకున్నారు. తమ సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి తక్షణమే రోడ్డు మంజూరు చేయాలని కోరారు. ప్రజల విన్నపాలను శ్రద్ధగా విన్న కిల్లు వెంకట రమేష్ నాయుడు, సమస్య తీవ్రతను గుర్తించి సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తామని సానుకూలంగా స్పందించినట్లు గ్రామస్తులు తెలిపారు.అమ్మవారి దర్శనార్థం వచ్చిన ఆధ్యాత్మిక ప్రయాణం, చివరకు గ్రామ ప్రజల మౌలిక అవసరాలకు వేదికగా మారడం ఈ ప్రాంత వాస్తవ పరిస్థితిని కళ్లకు కట్టినట్టుగా చూపించింది. ఇప్పటికైనా పాలకులు స్పందించి సరసపాడుతొంకోట గ్రామాలకు శాశ్వత రోడ్డు సౌకర్యం కల్పించాలని ప్రజలు గట్టిగా కోరుతున్నారు.

## బేగంపేట పీర్ పహాడ్ ఉర్సు ఉత్సవాలు లో పాల్గొన్న తాజా మాజీ ఎంపీపీ



**సామాన్యుడి అస్త్రం గోదావరిఖని :** రామగిరి మండలం బేగంపేట గ్రామం లో పీర్ పహాడ్ షరీఫ్ దర్గా లో నిర్వహించిన ఉర్సు ఉత్సవాలు లలో బాగంగా సోమవారం తెల్లవారు జామున బేగంపేట గ్రామం లో దర్గా నిర్వాహకులు ముజాయిద్, కట్ల శ్రీనివాస్, బాబా ఆధ్వర్యం లో నిర్వహించే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం లో పాల్గొన్న తాజా మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క, కొమురయ్య గౌడ్,మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతిక గా నిలిచే ఉత్సవాలను ప్రతి సంవత్సరం భక్తి శ్రద్ధలు తో ఘనంగా నిర్వహిస్తున్నారు ఉత్సవాలలో భాగంగా ఆదివారం అర్థరాత్రి సందల్ ఉత్సవం నిర్వహించిన సంప్రదాయ బద్ధంగా( కవ్వలి ఫాతిహా) దువాలు ముస్లిం ఆచారాలు ప్రకారం జరుగనున్నాయి పీర్ పహాడ్ ఉర్సు ఉత్సవాలు ముస్లిం హిందూ మతం అని తేడా లేకుండా పెద్ద సంఖ్యలో హాజరై స్వామి దర్బార్ వద్ద మొక్కులు చెల్లించుకోవాలి అని అన్నారు అని మత విబేధాలు లేకుండా అందరు పాల్గొని ఈ పర్ పహాడ్ ఉర్సు ఉత్సవాలును సామరస్యానికి నిలువెత్తు నిదర్శనం గా నిలుస్తున్నాయి అని పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో స్థానిక బేగంపేట సర్పంచ్ మంథని చంటి,ఉప సర్పంచ్ సందేలా రేణుకా కుమార్,దర్గా కమిటీ సభ్యులు గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు

## జీడీకే వన్ ఇంక్లైన్ కార్మికులకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన ఎఐటియుసి నాయకులు

**– ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్**



**సామాన్యుడి అస్త్రం న్యూస్ గోదావరిఖని :** సింగరేణి ఆర్జీవన్ ఏరియా జీడీకే రన్నింగ్ లైన్ లో పనిచేస్తున్న కార్మికులకు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ సింగరేణి సంస్థ రక్షణ కోసం కార్మికులు సంక్షేమం కోసం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ 80 సంవత్సరాల నుండి అనేక పోరాటాలు చేసి హక్కులను సాధించు కున్నాము అని అన్నారు సంస్థ అభివృద్ధి కోసం కార్మికుల హక్కుల సాధన కోసం యూనియన్ ఇచ్చే పోరాట కార్యక్రమంలో కార్మిక వర్గం పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు ఇంకా ఈ కార్యక్రమంలో ఎఐటియుసి ఫిట్ సెక్రటరీ మనల శ్రీనివాస్,నాయకులు కలవేని రాజేష్ పర్ల పెల్లి రామస్వామి తదితరులు పాల్గొన్నారు

## 12 డివిజన్ కార్పొరేటర్ గా పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అనవేన భాస్కర్



**సామాన్యుడి అస్త్రం గోదావరిఖని :** రామగుండం కార్పొరేషన్ ఎన్నికల్లో 12 డివిజన్ నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా పోటీ చేయనున్న అనవేన భాస్కర్ రేవంత్ రెడ్డి నాయకత్వం లో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ ఆధ్వర్యం లో రాబోయే కార్పొరేషన్ ఎన్నికల లో 12 డివిజన్ నుంచి కార్పొరేటర్ గా నన్ను గెలిపిస్తే డివిజన్ ప్రజలు కు ఏ సమస్య వచ్చినా ముందు ఉంటాను అని అన్నారు రేవంత్ రెడ్డి నాయకత్వం లో అన్ని పతకాలు డివిజన్ ప్రజలు కు అందే లా చూస్తాను అని హామీ ఇచ్చారు డ్రైనేజీ సమస్యలు రోడ్డు సమస్యలు ను అందుబాటు లో ఉండి సమస్యలు పరిష్కారం చేస్తాను అని హామీ ఇచ్చారు

